A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 62 గురువారం - 31-ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /

## ప్రపంచవ్యాప్తంగా

# ఇండియాపై సదభిప్రాయం..



- మోదీపై మాత్రం మిశ్రమ స్పందన! - భారత్‌పై అమెరికా థింక్ ట్యాంక్ ప్యూ రీసెర్చ్ సంస్థ సర్వే
- భారత్‌పై, మోదీ నాయకత్వంపై 23 దేశాల ప్రజల అభిప్రాయ సేకరణ
- సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మందిలో ఇండియాపై సానుకూల అభిప్రాయం
- మోదీ నాయకత్వంపై మాత్రం భిన్నాభిప్రాయం

వచ్చే నెల నుంచి దేశరాజధాని ఢిల్లీ వేదికగా జీ20 సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో భారత్‌పైగల అభిప్రాయం తెలుసుకునేందుకు అమెరికా మేధోమథన సంస్థ ప్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే నిర్వహించింది. మోదీ నాయకత్వంపై అభిప్రాయాన్ని కూడా అంచనా వేసేందుకు ప్రయత్నించింది. ఫిబ్రవరి నుంచి మే నెల మధ్య జరిగిన ఈ సర్వేలో పలు ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడయ్యాయి. 23 దేశాల వారు ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మంది భారత్ పై సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరో 34 శాతం మంది తమకు భారత్‌పై ప్రతికూల అభిప్రాయం ఉన్నట్టు పేర్కొన్నారు. ఇక దేశంలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న ప్రధాని నరేంద్ర మోదీపై 12 దేశాల్లోని ప్రజలలో భిన్నాభిప్రాయాలే వ్యక్తమయ్యాయి. తమకు మోదీ నాయకత్వంపై నమ్మకముందని 37 శాతం మంది పేర్కొనగా, 40 శాతం మంది మాత్రం పెదవి విరిచారు.

ఈ సర్వేలో ఇజ్రాయెల్ లో కూడా అత్యధికులు ఇండియా పట్ల సానుకూలంగా స్పందించారు. ఆ దేశంలోని 71 శాతం మంది మన దేశం పట్ల అనుకూలంగా స్పందించారు. ఇక కెన్యా, నైజీరియా, బ్రిటన్ దేశాల్లోని ప్రతి పది మందిలో ఆరుగురికి భారత్‌పై మంచి అభిప్రాయం ఉన్నట్టు ఈ సర్వేలో తేలింది. దక్షిణాఫ్రికా ప్రజలు మాత్రం ఇండియా విషయంలో కాస్తంత విమర్శనాత్మక వైఖరిని ప్రదర్శించారు. ఇండియాపై తమకు సదభిప్రాయం లేదని దాదాపు సగం మంది పేర్కొనడం గమనార్హం. నెదర్‌ల్యాండ్స్, స్పెయిన్ దేశాల్లో కూడా భారత్‌పై కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. మోదీ నాయకత్వంపై కూడా దాదాపు ఇదే తరహా ఫలితాలు కనిపించాయి. జపాన్, కెన్యా, నైజీరియా దేశాల్లో ప్రజలు మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. కెన్యాలో మోదీ అనుకూలురు ఏకంగా 60 శాతం ఉన్నట్టు తేలింది. మరోవైపు, మెక్సికో, బ్రెజిల్ దేశాల్లో సగం మంది మోదీ నాయకత్వంపై పెదవి విరిచారు. అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా, అమెరికాలో కూడా మోదీ నాయకత్వంపై ఓ మోస్తరు విశ్వాసలేమి వ్యక్తమైనట్టు సర్వే తేల్చింది. మరోవైపు..ఐరోపా దేశాల్లో భారత్‌పై వ్యతిరేకత పెరిగినట్టు కూడా సర్వేలో తేలింది. సర్వేలో పాల్గొన్న ఐదు ఐరోపా దేశాల్లోనూ పది పర్సెంటేజీ పాయింట్ల మేర ఇండియాపై సానుకూల అభిప్రాయం తగ్గినట్టు వెల్లడైంది. ఫ్రాన్స్‌లో అత్యల్పంగా 39 శాతం మందే భారత్‌పై సానుకూల అభిప్రాయం కలిగున్నట్టు సర్వేలో తేలిసింది. 2008 నాటి సర్వేలో ఫ్రాన్స్ దేశస్తుల్లో 70 శాతం మంది భారత్‌కు అనుకూలంగా ఉన్నట్టు సర్వే గుర్తు చేసింది. అమెరికా మేధోమధన సంస్థ ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన ఈ సర్వేలో మొత్తం 24 దేశాలకు చెందిన 30,861 మంది పాల్గొన్నారు.

## మధ్య తరగతి ప్రజలకు ఈ

# నిర్ణయం ఓ వరం

-: గ్యాస్ ధర తగ్గింపుపై విజయసాయిరెడ్డి



గృహోపయోగ గ్యాస్ సిలిండర్ల ధరను తగ్గిస్తూ కేంద్రం నిన్న ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. సాధారణ సిలిండర్ ధరపై రూ.200, ఉజ్వల్ పథకం గ్యాస్ సిలిండర్లపై రూ.400 తగ్గిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. ఇది రక్షా బంధన్ పర్వదినం నేపథ్యంలో ప్రధాని మోదీ దేశ మహిళలకు ఇస్తున్న కానుక అని అభివర్ణించింది.

దీనిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. గృహ వినియోగదారులు ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ల ధరను రూ.200 మేర తగ్గించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాన్ని వైసీపీ స్వాగతిస్తోందని తెలిపారు. మోదీ తీసుకున్న ఈ నిర్ణయం కోట్లాది మంది ప్రజలకు డబ్బును ఆదా చేస్తుందని, ఆ డబ్బును ఇతర అవసరాలకు ఉపయోగించుకునేలా ఈ నిర్ణయం తోడ్పడుతుందని విజయసాయి వివరించారు. పెద్ద సంఖ్యలో ఉన్న మధ్య తరగతి ప్రజలకు ఈ నిర్ణయం ఓ వరంలాంటిదని అభివర్ణించారు.

## చంద్రయాన్-3లో కీలక ఘట్టం..

చంద్రుడిపై మానవుడు జీవించే కాలంలో రాబోతోంది. ప్రాణికోటికి జీవనాధారమైన ఆక్సిజన్‌ను చంద్రుడి దక్షిణ ధ్రువంపై గుర్తించింది. చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా జాబిల్లి ఉపరితలంపైన అడుగు పెట్టిన ప్రజ్ఞాన్ రోవర్ తన పరిశోధనలు మొదలు పెట్టింది. చంద్రుడిపై సల్ఫర్‌తోపాటు ఆక్సిజన్ ఉనికిని గుర్తించింది. దక్షిణ ధ్రువానికి సమీపంలోని చంద్రుడి ఉపరితలంపై సల్ఫర్ (ఎస్) ఉనికిని స్పష్టంగా గుర్తించినట్టు ఇస్రో వెల్లడించింది. అల్యూమినియం, కాల్షియం, ఫెర్రస్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్ ఉనికిని గుర్తించిందని, హైడ్రోజన్ (హెచ్)కోసం అన్వేషణ కొనసాగుతోందని ఇస్రో తెలిపింది. దాంతో, చంద్రుడిపై మనిషి నివసించటానికి అవసరమైన అన్ని మూలకాలు, పరిస్థితులను ఇస్రో గుర్తించినట్టయింది. చంద్రుని దక్షిణ ధ్రువంపై అరుదైన సల్ఫర్ జాడ కనిపించడం చాలా కీలకం అవనుంది. సల్ఫర్ మంచు నీటి ఉనికికి సంకేతం కావొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మరోవైపు ఈ రోజు ఆకాశంలో అద్భుతం జరగనుంది. ఈ రాత్రి చందమామ భూమికి మరింత దగ్గరగా రానుంది. సాధారణ పౌర్ణమి కంటే మరింత పెద్దదిగా, ప్రకాశవంతంగా కనిపించనుంది. దీన్ని సూపర్ బ్లూ మూన్ అంటారు





## అక్సాయ్‌చిన్‌లో బంకర్లు, సొరంగాలు నిర్మిస్తోన్న చైనా

చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. ఉత్తర లడఖ్‌లోని సరిహద్దు సమీపంలో డ్రాగన్ దేశం పలు సొరంగాలు, బంకర్లను, రోడ్లను నిర్మిస్తోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు వైరల్‌గా మారాయి. తమ ప్రాంతమంటూ పేర్కొంటున్న అక్సాయ్ చిన్‌లోనే ఈ నిర్మాణాలున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ రూపొందించిన మ్యాప్‌ను చైనా ఇటీవల విడుదల చేసింది. ఈ మ్యాప్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో అక్సాయ్ చిన్ ప్రాంతంలో భారీ నిర్మాణాలు ఆందోళన కలిగించే అంశం.

ఇక్కడ అనేక బంకర్లు, సొరంగాల నిర్మాణం చేపట్టినట్లు మాక్సర్ టెక్నాలజీస్ శాటిలైట్ చిత్రాల్లో తేలింది. వీటితో పాటు రోడ్ల నిర్మాణానికి అవసరమైన యంత్రాలు, సొరంగాల ప్రవేశం వద్ద నిర్మాణ సామగ్రి భారీస్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. అక్సాయ్ చిన్‌లో భారత వాయుసేనకు ఉన్న సానుకూలతలు, ఒకవేళ దాడులకు పాల్పడితే దీటుగా ఎదుర్కోవడానికి చైనా ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లుగా నిపుణులు భావిస్తున్నారు.

## మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొస్తాం

-మాజీమంత్రి చంద్రబాబు



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 30:

మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెదేపా మహిళా నేతలు వంగలపూడి అనిత, పీతల సుజాత తదితరులు చంద్రబాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... మహిళా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు."తెదేపా అధికారంలోకి రాగానే.. తల్లికి వందనం పేరుతో పిల్లలందరి చదువుకు ఆర్థిక చేస్తాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఏటా రూ.15వేలు ఇస్తాం. మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం ప్రకటించాం. పేద కుటుంబాలకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.. అవసరమైతే మరో సిలిండర్ కూడా ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. పీ-4 పేరుతో ప్రత్యేక కార్యక్రమం తీసుకొస్తాం. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో అన్నీ చేయొచ్చు. ప్రస్తుత విధానాల వల్ల ధనికుడు మరింత ధనికుడు అవుతున్నాడు. పేదవారికి అండగా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడతాం. మనకు ఏమేం కావాలో ఇచ్చేందుకు చాట్ జీపీటీ వచ్చింది" అని చంద్రబాబు అన్నారు.

# సెప్టెంబర్ 1వతేదీ జరిగే సిపిఐ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి.

**- సాగునీరు,త్రాగునీరు సాధనకై సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ" రాష్ట్ర సదస్సు"కు అఖిలపక్ష పార్టీల నాయకులు హాజరు! విజయవంతం చేయాలని రైతులకు పిలుపు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి సాగునీరు తాగునీరు సాధనకై సెప్టెంబర్ 1వ తేదీన నంద్యాల పట్టణంలో మున్సిపల్ టౌన్ హాల్ నందు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ సదస్సుకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు రాష్ట్ర నేతలు హాజరు కావడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కె.రామకృష్ణ, టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్ మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు. మాజీ శాసనసభ్యులు గఫూరు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. తులసి రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వర రావు రాయలసీమ



సాగునీటి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష లు పి.రామచంద్ర య్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, జగదీష్ ,ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు హాజరుకానున్నారని నంద్యాల జిల్లాలోని రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు.

## పద్మావతినగర్ సొసైటీలో

# రికార్డులు మాయం చేసిన ఇంటిదొంగలు!

**- కేసు నమోదు కావడంతో ముందు జాగ్రత్తా పడ్డరా! -మరో ఇద్దరిప్లాట్ల సభ్యత్వం రద్దు**

**- ఆ రెండు ప్లాట్ల రిజిస్ట్రేషన్కు కుట్ర**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:

అక్రమాల పునాదులపై వెలుగొందుతున్న పద్మావతినగర్ లో మరో అక్రమ మార్గం బయట పడింది. నలభై సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీనివాస కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ రికార్డులు మాయమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుత సొసైటి అధ్యక్షుడితోపాటు డైరెక్టర్లపై పోలీసు కేసులు నమోదు కావడంతో సొసైటి కీలక సభ్యుల్లో ఒకరు ముందు జాగ్రత్తలో భాగంగా రికార్డులను కార్యాలయం నుంచి మాయం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కటకం సాయికృష్ణ సభ్యత్వాన్ని రద్దు చేసి ఆయనకు కేటాయించిన ప్లాచ్ 259ని, సొసైటీ అధ్యక్షుడు కటకం శశిధర్ బావ గుండా సుధీర్ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన విషయం సూర్య పాఠకులకు విధితమే. ఈ అంశంపై కటకం శశిధర్, గుండా సుధీర్, కటకం భరతకుమార్లపై పోలీసు కేసు నమోదైన విషయం పాఠకులకు విధితమే. తాజాగా కటకం కార్తీక్, కటకం పవన్ కుమార్ సభ్యత్వాలను రద్దు చేస్తూ వారికి రిజిస్టర్ అయిన ప్లాట్లను రద్దు చేస్తూ సొసైటీ అధ్యక్షులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు ప్లాను తమ బంధువుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు అధ్యక్షులు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కటకం కుటుంబంలో తలెత్తిన ఆస్తి విభేదాలు సొసైటి ఖాళీ స్థలాలపై ప్రభావాన్ని చూపిస్తున్న నేపథ్యంలో మేజర్న్యూస్ అందిస్తున్న కథనం ఇది. శ్రీనివాస హౌసింగ్ సొసైటీ ఏర్పడిన సమయంలో అప్పటి పెద్దలు సైకి బైలాను రూపొందించుకున్నారు. అదే బైలా ప్రభుత్వ అనుమతి పొందింది. సొసైటి బైలాలోని కీలక అంశాలను సొసైటీ కమిటిలో కీలక సభ్యులు ఇద్దరు తమకు అనుకూలంగా మార్చుకుంటూ కీలక నిర్ణయాలను తీసుకుంటున్నారు. సొసైటీ కమిటీ సమావేశంలో తీసుకోవాల్సిన నిర్ణయాలను ఆ ఇద్దరే తీసుకుంటూ వస్తున్నారు. సొసైటి బైలాలో ప్లాన్ను సభ్యుడికి కేటాయించి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ఏడాదిన్నర లోగా నిర్మాణాన్ని చేపట్టాలని అందులో పొందు పరచారు. ఇదే అంశాన్ని ఆ ఇద్దరు. కీలక సభ్యులు బ్రహ్మాస్త్రంలా కటకం సోదరుల కుమారులకు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లపై సంధిస్తున్నారు. ఇప్పటికే కలకు శ్రీరాములు కుమారుడు సాయికృష్ణ ప్లాట్ను మరొకరికి రిజిస్ట్రేషన్ చేయుగా తాజాగా కటకం లక్ష్మణ్



కుమారుడు కటకం పవన్ కుమార్, కటకం శర్భజ్ఞ కుమారుడు కార్తీక్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ వారికి రిజిస్టర్ చేసిన ప్లాట్లు 257, 258లను రద్దు పరచారు. రద్దు పరచిన ప్లాట్లను సొసైటి సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కుకు సోదరులైన సాయికృష్ణ, పవన్ కుమార్, కార్తీక్ ప్లాట్లకు మున్సిపాలిటీ విధించిన పన్నులను చెల్లిస్తూ వస్తున్నారు. తాజాగా మూడు ప్లాట్లు కలిపి కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి అనుమతి పొందారు. కటకం పవన్ కుమార్, కటకం కార్తీక్లకు కేటాయించిన ప్లాట్లకు మున్సిపాలిటి విధించిన పన్నులను చెల్లిస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకు వారి హక్కు, అనుభవంలో ఉన్న ప్లాట్లను రద్దు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. సొసైటిలో జరుగుతున్న అక్రమాలు బయటకు వస్తున్నా పర్యవేక్షించాల్సిన రెండు శాఖలు ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొసైటీ సభ్యుల సభ్యత్వం రద్దుపై సొసైటీ కమిటిలోని కీలకమైన ప్రధాన కార్యదర్శి ప్రథ్యుమ్నా రెడ్డి ఇందుకు సంబంధించిన రికార్డులను అందజేయాలని అధ్యక్షుడు కటకం ఈధరు అడిగినట్లు తెలుస్తోంది.

సొసైటి కమిటి సమావేశాల్లో తీసుకోవాల్సిన నిర్ణయాలను సొసైటీ అధ్యక్షుడు సొంతంగా తీసుకోవడాన్ని కమిటి డైరెక్టర్లు తీవ్రంగా తప్పు పడుతున్నారు. కుటుంబంలోని విభేదాలను సొసైటికి అంట కట్టదాన్ని విభేదిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి నిర్ణయాలు ఎలాంటి ఉపద్రవాలను తెచ్చి పెడతాయోనని డైరెక్టర్లు ఆందోళన చెందుతున్నారు. సొసైటీ అధ్యక్షుడుతోపాటు డైరెక్టర్ సంద్యాలకు వస్తే అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో డైరెక్టర్లు ఉన్నారు. కటకం భరత్ కుమార్, కటకం శధర్లపై రెండు కేసులు నమోదు కావడంతో వారు ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. తమపై నమోదైన కేసుల్లో బెయిల్ తెచ్చుకునే పనిలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. సొసైటీ కార్యాలయంలోని కీలక పత్రాలు మాయమైనట్లు తెలుస్తోంది. రికార్డులలో కొన్నింటిని కార్యాలయంలో లేకుండా కీలక సభ్యుడు ఒకరు చేసినట్లు తెలుస్తోంది. ఆపత్రాలను, రికార్డులను తనతోపాటు తీసుకొని వెళ్లినట్లు డైరెక్టర్లు అనుమానిస్తున్నారు.

కేసులపై పోలీసులు విచారణలో భాగంగా సొసైటీ కమిటిని కొన్ని ప్రశ్నలకు సమాధానం కోరిన విషయం పాఠకులకు విధితమే. కవించే నుంచి సమాధానం రాకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై పోలీసు శాఖ దృష్టి, పెట్టినట్లు తెలుస్తోంది. రికార్డులు మాయమైనట్లు కమిటి సభ్యులు. కొందరు గుర్తించడంతో వాటిపై ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు.






# సీఎం జగన్ సమక్షంలో కండువా కప్పుకున్న జనసేన నేత.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 30:

2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన జనసేన పార్టీ నేత రాయపురెడ్డి ప్రసాద్ (చిన్నా) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగ్గంపేట మండలం ఇర్రిపాకలో సీఎం జగన్ ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైయస్ఆర్సీపీ యువజన నేత జక్కంపూడి గణేష్ ఉన్నారు.

# ప్రస్థానం పాత్రికేయునిపై దాడి.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 30:.



మహానంది మండలం తిమ్మా పురం గ్రామంలో గత నాలుగు నెలల క్రితం జరిగిన ఘర్షణ కేసులో రాజీ కి రావాలని పిలవగా రాజీ కి రాలేదని అబ్బీ పురం గ్రామానికి చెందిన షేక్.నూర్ బాష, షేక్ .రహమత్ బీ,షేక్. ఫకృద్దీన్ ల పై బుదవారం సాయంత్రం నాలుగు గంటల ముప్పై నిమిషాల సమయంలో కదిరిరమణ గౌడ్,కదిరిమోహన్ గౌడ్,కదిరిమదన్ గౌడ్ లు ముగ్గురు కలిసి దాడి చేసి గాయపరచడమైనది. గాయపరచిన రమణ గౌడ్,మోహన్ గౌడ్,మదన్ గౌడ్ లు ముగ్గురు కలిసి మా వాడి మీద పెట్టిన కేసులో రాజీ కి రాకుంటే మిమ్మల్ని చంపుతాము అంటూ నూర్ బాష కి చెందిన మోటార్ సైకిల్ ను సైతం రాళ్ళ తో దాడి చేశారు.వీరి ఆగడాలకు ఓ నాయకుడు వత్తాసు పలుకుతూ వుండటంతో వీరికి అడ్డు చెప్పడానికి సైతం భయపడుతున్నారు.

# కనువిందు చేసిన సూపర్ బ్లూ మూన్.

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 30:.





దేశవ్యాప్తంగా బుధవారం సాయంత్రం సూపర్ మూన్ కనిపించింది. ఇక బీహార్ లోని పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్ వద్ద తీసిన బ్లూ మూన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సాధారణ రోజుల కంటే ప్రస్తుతం పెద్దగా, ప్రకాశవంతంగా చంద్రుడు కనిపించాడు. ఈ సూపర్ మూన్ చూసేందుకు దేశవ్యాప్తంగా ప్రజలు ఆసక్తి కనబర్చుతున్నారు. చంద్రుని కక్ష్య అనూహ్యంగా భూమికి దగ్గరగా వచ్చినప్పుడు సూపరూన్ ఏర్పడుతుంది.ఆకాశంలో ఓ అరుదైన దృశ్యం ఆవిష్కృతం కానున్నది. ఇటీవల శనిగ్రహం ఖగోళ ప్రియులను కనువిందు చేయగా అంతకు ముందు పంచగ్రహ కూటమి ఏర్పడింది. బుధుడు, యురేనస్, గురుగ్రహం, నైప్ట్యూటర్, శనిగ్రహాలు ఒకే వరుసలోకి చేరాయి. ఈ ఘట్టాన్ని ఎలాంటి పరికరాలు లేకుండా చూడే అవకాశం కలిగింది.ఈ క్రమంలోనే బుధవారం మరో అరుదైన దృశ్యం నీలిరంగు చందమామ ఆవిష్కృతం కాబోతున్నది.ఈ నెలలో రెండు పున్నములు ఉండగా ఒకటి ఆగస్టు ఒకటో తేదీన ఏర్పడింది. దీన్ని సూపర్మూన్గా పిలువగా.. నేడు నీలిరంగు చందమామ బుధవారం ఏర్పడబోతున్నది. సాధారణంగా ఒక ఏడాదిలో రెండు, మూడు సూపర్ మూన్స్ ఏర్పడుతుంటాయి.కానీ, బుధవారం ఏర్పడబోయే బ్లూమూన్ మాత్రం అరుదైనది. పౌర్ణమి సమయంలో చందమామ భూమికి దగ్గరగా వచ్చిన సూపర్ మూన్ ఆవిష్కృతమవుతుంది. సాధారణంగా పౌర్ణమి రోజుల కంటే సూపర్ మూన్ సమయంలో చంద్రుడు మరింత ప్రకాశవంతంగా కనిపించడంతో పాటు భారీ పరిమాణంలో కనిపిస్తాడు. సాధారణ రోజుల కంటే 16 శాతం వెన్నెలను పంచబోతున్నాడు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు తులసి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 30:

సుంకేసుల రోడ్డు కర్నూలు జిల్లా ఎం ఆర్ సి కళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణమునకు హాజరైన ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతిరెడ్డి తులసి రెడ్డి శ్రీమతి పాణ్యం సరోజినీ, శ్రీ పాణ్యం ప్రభాకర్ రెడ్డి గార్ల ప్రత్యేక ఆహ్వానం మేరకు కర్నూల్ జిల్లా కేంద్రం నందు గల ఎం ఆర్ సి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహమునకు ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతిరెడ్డి తులసి రెడ్డి ఆయన తనయుడు మనీష్ రెడ్డి హాజరై నూతన వధువరులైన పెళ్లి కుమారుడు సుదీప్ తేజా రెడ్డి, పెళ్లి కుమార్తె శ్రీ హర్షితలను అక్షింతలతో ఆశీర్వదించి దీవించారు. కార్యక్రమంలో న్యాయవాది డా.జి.బాలస్వామి, జూనియర్, న్యాయవాదులు మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో అంచలంచెలుగా ఎదుగుతున్న వై.తిమోతి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 30:
శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో వైసిపి నంద్యాల జిల్లా కార్యదర్శిగా వై.తిమోతిని నూతనంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ భాష పోగుల దరగయ్య, మండల ఇన్చార్జి బుజ్జి అన్నారు. ఈ శుభ సందర్భంగా నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రం నందు బుధవారం వైసీపీ జిల్లా కార్యదర్శి వై. తిమోతిని ఘనంగా సన్మానించారు.పార్టీలో అంచలంచెలుగా ఎదగాలని మరెన్నో పదవులు చేకూరాలని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... వై. తిమోతి మొదట్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఏబిసిడి వర్గీకరణ కోసం చేస్తున్న ఉద్యమంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన కార్యక్రమాలను చేస్తూ జాతి అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. తధానంతరం మాజీ న్యాయ శాఖ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయ రంగ ప్రవేశం చేశారని



పేర్కొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో ఆశీస్సులతో ఆత్మకూరు 15వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి వెంట ఉంటూ దళితుల అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయంలో అంచలంచలుగా ఎదుగుతూ నేడు వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంచలంచెలుగా ఎదిగి జాతి అభ్యున్నతి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మండల హడాహాక్ కమిటీ కోకన్వీనర్ వనమాల పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగయ్య, అధికార ప్రతినిధి దేవ సహాయం, ప్రధాన కార్యదర్శి మిద్దెల వరదరాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:
సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి 45 రోజులపాటు జరిగే "బాబు షూరిటీ ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ"డోర్ టూ డోర్ కార్యక్రమం ఎలా నిర్వహించాలనే విషయం పై ట్రైనింగ్ కార్యక్రమం నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మానంద రెడ్డి,మాజీ మంత్రి వర్యులు ఏన్ఎండి ఫరూక్ ,మాజీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏ వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర హృదయ ఇన్ హెూటల్ నందు నిర్వహించడం జరిగింది.ఏ వి సుబ్బారెడ్డి మాట్లాడుతు టీడీపీ వచ్చె ఎన్నికలలొ గెలుపు కషి చేయాలని అన్నారు. భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూసెప్టెంబర్ 1 వ తేదీ నుంచి 45 రోజులపాటు జరిగే "బాబు షూరిటీ ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ"డోర్ టూ డోర్ కార్యక్రమం ఉంటుందని అదేవిధంగా రిజిస్ట్రేషన్ ప్రచార కార్యక్రమం కూడా 45 రోజుల పాటు జరుగుతుందని ఈ కార్యక్రంలో క్లస్టర్స్ు ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ ఇంచార్జి లు యాక్టివ్ గా పని చేయాలి,గత 5 సంవత్సరాల నుండి వైసీపీ ప్రభుత్వం లో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను,అభిప్రాయాలను తెలుసుకోవాలని,భవిష్యత్తు కు గ్యారెంటీ లోని పథకాల గురించి ప్రజలకి తెలియజేసి చైతన్య పరిచాల్సిన భాద్యత మన పైన ఉందని తెలిపారు.ఫరుక్ మాట్లాడూతు భషత్వ్య గ్యారంటి పథకాలు వివరించారు. ఈకార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ క్లస్టర్స్,యూనిట్ ఇంచార్జి లు,బూత్ కన్వీనర్ లు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.ఎ

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల.



ఆంధ్ర ప్రగతి తిరుమల ఆగస్టు 30:.
శ్రీవారి ఆలయం ఎదుట బుధవారం మధ్యాహ్నం శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన టీటీడీక్ చైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి. ఈ ఏడాది అధికమాసం కావడంతో స్వామివారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాం : చైర్మన్ శ్రీ కరుణాకర్ రెడ్డిసెప్టెంబరు 18 నుంచి 26వ తేది వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 14 నుంచి 22వ తేది వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలుసెప్టెంబరు 18వ తేదిన శ్రీవారికి సియం శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారుపట్టు వస్త్రాలు సమర్పిస్తారు.బ్రహ్మోత్సవాల సమయంలో సిఫార్సు లేఖలపై దర్శనాలు రద్దు చేస్తాం.సామాన్య భక్తులుకు ప్రాధాన్యత ఇచ్చేలా దర్శన విధానాన్ని అమలు చేస్తాం. భక్తులకు వసతులు భద్రతపై అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.

# రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుంది

### .-ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు ఎమ్మెస్ నగర్ నందు 142వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు ఇన్చార్జి రామచంద్రుడు వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా వార్డు వైసిపి నాయకులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు వార్డు ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో జగనన్నపై కలిగిన నమ్మకం, భరోసాతో మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదం ప్రజల నుంచి పుట్టుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివద్ధి కోసం నాడు నేడు, విద్యార్థుల కోసం అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా మన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం పైగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని చెప్పారు.

మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, వార్డు వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, రామకృష్ణా, సత్తార్, షరీఫ్, తులసి, దివాకర్, రవి, శంకర్, లోకేష్ ,మధు, చోటు, రాజేస్ వైసీపీ నాయకులు ఆదిరెడ్డి భాస్కర్ రెడ్డి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మరాజుకు తెలుగు భాషా సేవా పురస్కారం



ఆంధ్రప్రగతి విజయవాడ, ఆగష్టు 30:
ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు నేతృత్వంలో వారం రోజులు గా జరుగుతున్న తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160 వ జయంతి వేడుకలు మంగళవారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా ముగిసాయి. సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు ను కలెక్టర్ ఢిల్లీరావు 'తెలుగు భాషా సేవా పురస్కారం' తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ పి.గౌతమ్ రెడ్డి, నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ చైర్మన్ మేథపాటి వెంకట్, సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, శాసనమండలి వైకాపా పక్ష నేత, మాజీ కేంద్ర మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితాను రూపొందించండి.

**-ఇంటింటి ఓటర్ల పరిశీలన వంద శాతం జరగాలి**

**-ఈఆర్ఓలు,ఏఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 30:
ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈఆర్వో, ఏఈఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున శివరామిరెడ్డి, సిపిఐఎం ప్రతినిధి పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఈఆర్వో, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి 100 శాతం ఓటర్ల వివరాలను పరిశీలించి తప్పులు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని రకాల ఫార్మ్ 6,7,8 లకు సంబంధించి 1,20,078 దరఖాస్తులు స్వీకరించామని పెండింగులో వున్న 68,954 ఫార్మ్ లను పకడ్బందీ ఇంటి పరిశీలన చేయాలన్నారు. ఒక పోలింగ్ స్టేషన్ లో 2 శాతం ఓట్ల తొలగింపులు, 4 శాతం ఓట్ల చేర్పులు ఉంటే ఈఆర్ఓలు నిశితంగా పరిశీలించి ఇందుకు



సంబంధించిన కారణాలను పేర్కొనాలన్నారు. ఓట్ల తొలగింపుకు సెప్టెంబర్ 2 లోపు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్జీవోస్ కాలనీ, రైతునగర్ లలో డబుల్ ఓట్లు ఉన్నట్లు రాజకీయ పక్షాలు లేవనెత్తిన నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారించాలని కలెక్టర్ సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వోలను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాబితాలో ఓటర్లను ఏ కారణం చేత తొలగిస్తున్నమో సంబంధిత వివరాలను బియల్ఓల దగ్గర నుండి తీసుకొని స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఎన్నికలకు సంబంధించి భౌతికంగా అన్ని రికార్డులు మైంటైన్ చేయాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను ఆదేశించారు.

## మున్సిపల్ కమిషన్ తక్షణమే బదిలీ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:
మున్సిపల్ కమిషనర్ ను వెంటనే బదిలీ చేయ్యాలి సిపిఐ(యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేసారు. నంద్యాల పట్టణంలోని ప్రజలపై చెత్తపన్ను కట్టలేదని ఒకవ్యక్తి పై ఆవేశంలో చెయ్యి చేసుకోవడం సరైన పద్ధతి కాదని ఒకహెూదాలో వుండి ఇలాదురుసుగా ప్రవర్తించడం ఆయన హెూదాను దిగదార్చుకోవడమేననీ సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ అన్నారు.నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ గా ఎంతోమంది పనిచేసి తమ



హెూదాను కాపాడుకున్నారు కాని ఇప్పుడు వున్న కమీషనర్ కౌన్సిలర్ పట్లగాను ఛైర్మన్ పట్ల గాని ప్రజల పట్ల గాను ఏమాత్రం సభ్యతగా నడుచుకోకూండా దురుసుగా ప్రవర్తించడం ఆయన దుహంకారానికి నిదర్శనం ఇంకేమన్నా ఉందా అని ఆయన ప్రశ్నించారు ఇకముందు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వుండాలంటే మున్సిపల్ కమిషనర్ ను వెంటనే బదిలీ చెయ్యాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# చెక్ బౌన్స్ కేసులో జైలు శిక్ష, మరియు జరిమానా

ఆదోని పట్టణానికి చెందిన ఓ.యన్ విజయ్ కృష్ణ సింహ అనే వ్యక్తికి చెక్కు బౌన్స్ కేసులో 2 వ అడిషనల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ 4నెలలు జైలు శిక్ష మరియు 2 లక్షలు జరిమానా విధించినట్లు మంగళవారం న్యాయవాది యం. ఉమా కుమార్ తెలిపారు. యన్.సోమన్న అనే వ్యక్తి నుండి అప్పు తీసుకున్నారన్నారు అప్పులో భాగంగా 5 లక్షలు చెక్కు ఇచ్చినాడని. చెల్లింపులో చెక్కు ఇవ్వగా క్లియరెన్స్ కోసం బ్యాంకులో వేయగా చెక్కు బౌన్స్ అయ్యిందని దీనిపై కేసు వేయగా కోర్టు పై తీర్పును వెల్లడించినట్లు తెలిపారు



# మున్సిపల్ కమిషనర్ వీధి రౌడీ కాదు ప్రజల్ని కొట్టడానికి!

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:
మున్సిపల్ కమిషనర్ కు మెంటల్ లేచినది ఎందుకంటే ఉద్యోగం సక్రమంగా చేయకుండా లంచాలు వచ్చే చోట మాత్రమే పనిచేస్తున్నారని సచివాలయాల తనిఖీలు చేయడం లేదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన తర్వాత మైండ్ ఖరాబై రోడ్డు మీద ఎవరిని పడితే వారిని కొడుతున్నాడు జనం తిరగబడి కొడితే మున్సిపాలిటీ కాలువలు పడి చస్తాడు అది గమనించండి. అని మున్సిపల్ కమిషనర్ కు వారి కిందిస్థాయి ఉద్యోగస్తులందరికీ హెచ్చరిక చేస్తున్నాం, అలాగే ప్రజలు కూడా ప్రభుత్వం విధించిన చెత్త పన్నుకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి వ్యక్తిగతం కాకుండా అక్కడ ప్రజలందరూ మున్సిపల్ వేసిన చెత్త పన్ను అధిక పన్నులకు వ్యతిరేకంగా మున్సిపాలిటీ ఆఫీస్ ముట్టడిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. నిన్న ఉదయం నుండి జరిగిన ముస్లింల కోసమే ఉన్నావని చెప్పుకునే ప్రజాప్రతినిధులు అధికారం కోసం ఆరాటపడే మైనార్టీ ముస్లిం పెద్దలు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నిస్తున్నాం. మున్సిపల్ కమిషనర్ వీధి రౌడీ కాదు ఒక అధికారి తన డ్యూటీ చేయవలసింది చేయకుండా రౌడీ మాదిరి ప్రవర్తించి ప్రజలను హింసించి కొట్టడం ప్రజా వ్యతిరేకమైన చర్య అతనిని వెంటనే అరెస్టు చేయాలని కూడా ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలిగా డిమాండ్ చేస్తున్నా అలాగే కలెక్టర్ ఆదేశాల మేరకు సోకాజు నోటీస్కు



సమాధానం చెప్పలేక, ప్రజలపై భారం పడుతున్న వారిని రక్షించడం కోసమే అధికార పార్టీ వాళ్ళు ఉన్నారు. సీఎం జగన్కు నమ్మిన బంటు కావున అతని డ్యూటీ ముగిసిన మరల అతనికి సంవత్సరం గడువిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటువంటి ప్రభుత్వంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ గతంలో కూడా నంద్యాల ఫస్ట్ పర్సన్ చైర్మన్గా ఉన్న మా బున్నిసాపైనా కూయిలాగే ప్రవర్తించి మాట్లాడినాడు. ఇలాంటి సంఘటనలు చాలా చోట్ల చేస్తున్నాడు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కౌన్సిలర్లు చోద్యంచూస్తూ కూర్చున్నారు తప్ప న్యాయం చేయడం లేదు. మరొకవైపు ముస్లిం సలహాదారుడు కూడా పట్టించుకోవడం లేదు, కావున ప్రజల తగిన గుణపాఠం చెప్పాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలిగా కోరుతూ సత్యం పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మస్తాన్వాలి ఆవాజ్ జిల్లా కార్యదర్శి నంద్యాల



## నారా లోకేష్ ను కలిసిన గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులు.

ఆంధ్ర ప్రగతి చింతలపూడి ఆగస్టు 30:
చింతలపూడి నియోజకవర్గం పుట్లగుట్లగూడెం వద్ద జంగారెడ్డిగూడెం మండల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నిర్మాణం కోసం అనేక మంది రైతుల నుండి భూములు సేకరించారు.ఈ భూముల మార్కెట్ విలువకు, ప్రభుత్వ ఇచ్చిన ధరకు పొంతన లేదు.
మా అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకుండా పోలీసు, రెవెన్యూ శాఖలను అడ్డుపెట్టి భూములను స్వాధీనం చేసుకున్నారు.
మా భూములకు ప్రభుత్వం ఇచ్చింది తీసుకోవాలని, ఆ తర్వాత కలెక్టర్ ద్వారా న్యాయం జరుగుతుందని నాయకులు చెప్పారు, నేటికీ న్యాయం జరగలేదు.
2013 భూసేకరణ చట్టం ప్రకారం మాకు పరిహారం ఇప్పించాలి లేదా నేటి మార్కెట్ విలువను ఇప్పించాలి.
రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు సర్వీసు రోడ్లు అడిగితే ఇవ్వలేదు.
పంట బోదెలు, మురుగుకాల్వలు ఉన్న ప్రాంతంలో రోడ్లు నిర్మించడంతో మా పొలాలకు నీరు రావడం లేదు.కాంట్రాక్టర్, ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోవడం లేదు.మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.
నారా లోకేష్ స్పందిస్తూ...ప్రజోపయోగార్థం భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.
జాతీయరహదారి విస్తరణకు 2013 భూసేకరణ చట్టాన్ని అనుసరించకపోవడం దురదృష్టకరం.మేం అధికారంలోకి వచ్చాక గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులకు చట్టప్రకారం న్యాయం చేస్తాం.రైతుల పొలాలకు నీరందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.

## నేడు రక్షాబంధన్ పండగ

### - 18న వినాయక చవితి
### - పండితపరిషత్తు నిర్ణయం

హైదరాబాద్,ఆగస్ట్30 ):
ఈ ఏడాది రక్షా బంధన్ పండుగ ఆగస్టు 30న లేదా 31వ తేదీ అనే విషయంలో చాలా మందికి గందరగోళంగా ఉంది. ఈ సందర్భంగా ఏ సమయంలో రాఖీ కట్టాలి..ఈ ఏడాది 30న బుధవారం ఉదయం శ్రావణ మాసం శుక్ల పక్షంలో పౌర్ణమి తిథి ఉదయం 10:58 గంటలకు ప్రారంభమయ్యింది. మరుసటి రోజు 31న ఉదయం 7:05 గంటలకు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో రక్షా బంధన్ పండుగను ఆగస్టు 30వ తేదీన జరుపుకోవచ్చని ఉత్తర భారతంలోని పండితులు సూచిస్తున్నారు. అయితే ఈరోజున భద్ర కాలం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అయితే దక్షిణ భారతదేశంలో ఏ పండుగకైనా సూర్యోదయ తిథిని పరిగణనలోకి తీసుకుంటారు కాబట్టి రాఖీ పండుగను గురువారం జరుపుకోవాలని తెలుగు రాష్ట్రాల పండితులు చెబుతున్నారు.హిందూ పంచాంగం ప్రకారం.. ఈ ఏడాది రక్షా బంధన్ పండుగ ఆగస్టు 30న (బుధవారం) మొదలవుతోంది. అయితే.. ఆ రోజున భద్ర కాలం ఉంది. ఆగస్టు 30న రాత్రి 9:01 గంటలకు భద్రకాలం ముగుస్తుంది.శాస్త్రాల ప్రకారం, భద్ర కాలంలో ఎలాంటి శుభకార్యాలు జరుపుకోకూడదు. అందువల్ల ఈ పండుగను ఆగస్ట్ 31న జరుపుకోవటం ఆమోదయోగ్యమైనదని పండితులు చెబుతున్నారు. ఎందుకంటే శాస్త్రాల ప్రకారం.. భద్రకాలంలో సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టకూడదు. భద్ర కాలం ముగిసిన తర్వాతే రాఖీ కట్టాలి.భద్ర అంటేపురాణాల ప్రకారం, సూర్య దేవుని పుత్రిక భద్ర రాక్షసులను నాశనం చేయడానికి జన్మించింది. తన పుట్టినప్పుడే విశ్వం మొత్తాన్ని తన స్వరూపం మార్చుకోవడం ప్రారంభించింది. ఈ సమయంలో శుభకార్యాలు, యాగాలు, క్రతువులు ఎక్కడ జరిగినా అక్కడ ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ కారణంగా భద్ర కాలంలో ఎలాంటి శుభ కార్యాలు జరగవు. వైదిక పంచాంగం ప్రకారం, భద్ర మూడు లోకాలలో అంటే స్వర్గం, పాతాళం, భూమిలో ఉంటారు. అలాగే చంద్రుడు, కర్కాటకం, సింహ, కుంభ, మీన రాశుల్లోనూ ఉంటుంది. అందుకే ఈ కాలంలో ఎలాంటి పనులు చేపట్టినా విజయవంతంగా పూర్తి కావు. రాష్ట్రంలోని జ్యోతిష పండితులు, వేదపండితులు నిర్ణయించిన ప్రకారంగా ఈనెల 31న రాఖీ పండుగ, సెప్టెంబర్ 18న వినాయక చవితి నిర్వహించుకోవాలని బ్రాహ్మణ సేవాసమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు త్రౌండ నాగేంద్రశర్మ తెలిపారు. రేపే రాఖీ పండుగ.. వినాయక చవితిపై కూడా బ్రాహ్మణ సేవాసమితి స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర విద్వత్‌సభ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని వారు సూచించారు. హనుమకొండలోని బ్రాహ్మ ణ భవన్‌లో పురోహిత, బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 18న మధ్యాహ్నవ్యాప్తి, చంద్రోదయ కాలమే వినాయకచవితి పూజలు నిర్వర్తించడం ధర్మప్రకారంగా వస్తుందని తెలిపారు. 19న చవితి తిథి ఉన్నదని 18న వినాయక విగ్రహాలను ప్రతిష్ఠాపన చేసుకుని కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. అక్టోబర్ 14న మహాలయ, పెత్తర అమావాస్య, బతుకమ్మ పండుగ ప్రారంభం, అక్టోబర్ 22న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 23న దసరా నిర్వహించుకోవాలని వారు తెలిపారు.

## తల్వార్లతో ప్రదర్శనలపై నిషేధం

### ఇలాంటి చర్యలకు దిగితే జైలుశిక్ష - వరంగల్ సిపి రంగనాథ్ హెచ్చరిక

వరంగల్,ఆగస్ట్30( :
బహిరంగంగా తల్వార్‌లను చూపించినా, విందు వినోదాల్లో ప్రదర్శనలు చేసినా నేరం కింద పరిగణించి కేసులు నమోదు చేస్తామని వరంగల్ సీపీ రంగనాథ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. దీంతో ఇకపై జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. కమిషనరేట్ పరిధిలో తల్వార్ల సంస్కృతి పెరిగిపోయిందని, ఎవరైనా తల్వార్లు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. కత్తులు, తల్వార్లతో ఫొటోలకు ఫోజులు ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, వారిపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని తెలిపారు. పుట్టిన రోజు వేడుకలు, పెళ్లి బరాత్ లలో కత్తులు, తల్వార్లతో విన్యాసాలు చేస్తున్నవారు, చేసిన వారిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. బర్త్‌డే వేడుకల్లో కత్తులు, తల్వార్లతో దిగిన ఫొటోలను జంక్షన్లలో కట్టిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. రాత్రి సమయాల్లో ప్రధాన కూడళ్లలో తల్వార్లతో కేక్‌కకు కట్ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ రంగనాథ్ హెచ్చరించారు.

## మత్స్యకారుల జీవనోపాధికి గొడ్డలిపెట్టుగా జీఓ 217

### - టిడిపి అధికారంలోకి రాగానే రద్దు చేస్తాం

ఏలూరు,ఆగస్ట్30 :
మత్స్యకారుల జీవనోపాధికి ఉపయోగపడే చెరువులను కూడా జగన్ వైసీపీ దొంగలకు కట్టబెడుతున్నారని టిడిపి నేత లోకేశ్ మండిపడ్డారు. జగన్ తమ పార్టీ వారికే చెరువులు ఇవ్వాలనే చేయడం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల జీవనోపాధికి గొడ్డలివేటుగా ఉన్న జీఓ 217ను రద్దు చేస్తామని తెలిపారు. గతంలో మాదిరి మత్స్యకార సొసైటీలకే చేపల చెరువులను కేటాయిస్తామన్నారు. వేటకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన వారికి చంద్రన్నబీమాలో పరిహారం అందిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.టీడీపీ యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లిలో లక్కవరం గ్రామానికి చెందిన మత్స్యకారులు లోకేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. టీడీపీ పాలనలో గ్రామాల్లోని చెరువులను వేలం వేయకుండా మత్స్యకార సంఘాలకు ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం బహిరంగ వేలంతో తమకు చెరువులు ఇవ్వకుండా అధికారపార్టీకి చెందిన వారికి కట్టబెట్టారని ఆరోపించారు. దీనిపై నిలదీశామనే కక్షతో స్థానిక ఎమ్మెల్యే తాము మత్స్యకారులం కాదంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని మత్స్యకారులు వాపోయారు.

## రక్షాబంధన్‌కు ముందు తీరని విషాదం

పెద్దపల్లి,ఆగస్ట్30 ):
అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్నినింపింది. రాఖీ పండుగ వచ్చిందంటే చాలు సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టాలని ఎంతగానో ఆరాటపడుతుంటారు. అందరిలానే ఓ చెల్లి కూడా తన అన్నకు రాఖీ కట్టేందుకు ఆనందంగా తన పుట్టింటికి వెళ్లింది. అయితే అత్యంత విషాదకర రీతిలో మృతదేహానికి రాఖీ కట్టాల్సి వచ్చింది. చూసినవారందరినీ దు:ఖానికి గురిచేసున్న ఈ ఘటన పెద్దపల్లి జిల్లాలో జరిగింది. రాఖీ పండుగ ముందు విషాదం చోటు చేసుకుంది. ఎలిగేడు మండలం ధూళికట్టకి చెందిన చౌదరి కనకయ్యకు రాఖీ కట్టేందుకు చెల్లెలు గౌరమ్మ ఇంటికి వచ్చింది. అప్పటిదాకా చెల్లెతో సంతోషంగా గడిపిన కనకయ్య ఒక్కసారిగా గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆపై క్షణాల వ్యవధిలో కన్నకయ్య ప్రాణాలు కోల్పోయాడు. ఎంతో సంతోషంగా తన అన్నయ్యకు రాఖీ కట్టేందుకు వచ్చిన చెల్లికి అంతులేని విషాదం మిగిలింది. చివరకు అన్నయ్య మృతదేహానికే సోదరి రాఖీ కట్టి తన ప్రేమను చాటుకుంది. ఇద్దరి మధ్య ఉన్న అనురాగాన్ని చూసినవారంతా కన్నీటి పర్యంతమయ్యారు. కన్నీటితో తన అన్నకు తుది వీడ్కోలు పలకాల్సి వచ్చింది. దీంతో రక్షాబంధన్ నాడే ఇంతటి బాధను అనుభవించాల్సి వస్తుందని ఊహించలేదంటూ ఆ చెల్లెలు కన్నీరు మున్నీరుగా విలపించింది. తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన అన్నకు.. చివరిసారిగా రాఖీ కట్టి గుండెలవిసేలా రోదించింది. సోదరుడి మృతదేహానికి చివరిసారిగా రాఖీ కట్టి తన పేగుబంధాన్ని చాటుకుంది. ఇదే నా అన్నకు నేను కట్టే చివరి రాఖీ.. వచ్చే ఏడాది నుంచి రాఖీ కట్టేందుకు నా అన్న ఉండడు అంటూ గుండెలవిసేలా విలపించింది. చె÷-లలెలు గౌరమ్మ రోదన చూసిన వాళ్లందరినీ దుఃఖ సాగరంలో ముంచేసింది.

## రక్షాబంధన్‌కు చారిత్రక ప్రాశస్త్యం

### - ఏటా తుల్జాభవానికి పూజలుచేసే శివాజీ

హైదరాబాద్,ఆగస్టు30( :
చారిత్రకంగానూ రక్షాబంధనం ఎంతో ప్రశస్తి చెందింది. రాజపుత్రుల యువరాణి కర్ణావతి- మొగలాయీ పాలకుడు హుమాయూన్‌కి రక్షను ధరింపజేసి, శత్రువుల నుంచి రక్షణ పొందిందంటారు. పురుషోత్తమ చక్రవర్తికి రాఖీ కట్టిన అలెగ్జాండర్ ప్రేయసి రుక్సానా, ఆయనకు ప్రాణభిక్ష కోరిందని చెబుతారు. ఛత్రపతి శివాజీ ఏటా పూర్ణిమనాడు తుల్జా భవానీ సమక్షంలో రక్షాబంధనం చేసుకుని, ధర్మనిబద్ధతకు పునరంకితమయ్యేవాడని చరిత్ర చెబుతోంది. మరాఠా పాలకుడు పీష్వా బాజీరావు కాలంలో, ఈ పున్నమిని సమైక్యతా దినోత్సవంగా నిర్వహించేవారంటారు. రాఖీ పండుగ ద్వారా స్వాతంత్ర్యోద్యమ కాలంలో 'లోకమాన్య' తిలక్- భారతీయుల్లో స్వాతంత్య కాంక్ష రగిలించారు. 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాగూర్ రక్షాబంధన్ సందర్భాన్ని సామాజిక ఐక్యతా వారధిగా వినియోగించుకున్నారు. విభిన్న వర్గాల్ని ఏకీకృతం చేసిన ఆ కవీంద్రుడు, రక్షాబంధనాన్ని ఓ సంరంభంగా నిర్వహించారు. ఇలా రక్షాబంధన ఉత్సవం ఓ పర్వదినంగానే కాక- జాతీయ సమగ్రతకు, సామరస్యానికి ఉపకరించింది. జైనులు ఈ పర్వాన్ని 'రక్షక్ దివస్'గా నిర్వహిస్తారు. కొబ్బరికాయల్ని సముద్రజలాల్లో వదిలి, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థిస్తారు. శ్రావణ పూర్ణిమను 'సంతోషిమాత జన్మదినోత్సవం'గానూ పరిగణిస్తారు. జ్ఞానానికి అధిష్ఠానదైవంగా భావించే హయగ్రీవ జయంతి నేడే! సంస్కృత భాషాదినోత్సవంగానూ ఈ పున్నమి ఖ్యాతి సంతరించుకుంది. ఇలా పలు విశేషాంశాల సమాహారంగా శ్రావణ పూర్ణిమ వర్ధిల్లుతోంది!

## నేడు శ్రీహయగ్రీవ జయంతి

తిరుమల,ఆగస్టు30
' జ్ఞానానంద మయం దేవం, నిర్మలాస్ఫటికాకృతమ్ఆధారం సర్వ విద్యానాం, హయగ్రీవ ముపాస్మహే 'యుగయుగాలలో లోక పాలనకై, ధర్మ సంస్థాపనకై విష్ణువు అనేక అవతారాలను దాల్చాడు. అలాంటి అనేక అవతారాల్లో దశావతారాలు ప్రసిద్ధి.. వాటిల్లో ముఖ్యమైనవి నరసింహస్వామి, రాముడు, కృష్ణుడు, వెంకటేశ్వరస్వామి ఈ అవతారాల్లో భక్తులతో పూజలను
అందుకుంటున్నాడు. అయితే తన భక్తుల కోసం విష్ణువు దాల్చిన అవతారల్లోకి ఒకటి 'హయగ్రీవావతారం' ఒకటి.జ్ఞానం, ఆనందం, మూర్తీభవించిన దైవస్వరూపం హయగ్రీవుడు. నిర్మలమైన స్ఫటికాకృతి కలిగి సర్వవిద్యలకు ఆధారభూతమైన విద్యాధిదేవత హయగ్రీవునకు నమస్కారరం. హయగ్రీవుడిని పూజించిన భక్తులకు విద్యనే కాదు అన్యాయం జరిగినవారికి న్యాయం జరుగుతుంది. భూవివాదాలు ఏమైనా ఉంటే అవి త్వరలో పరిష్కరించ బడుతాయి. శత్రు వినాశనం కూడా జరుగుతుంది. ఇలా ప్రతి సమస్యను పరిష్కరించి హయగ్రీవుడు మానవులందరినీ చల్లగా చూస్తాడు.హయగ్రీవ ప్రస్థావనదేవీ పురాణం, స్కాంధ పురాణం, శ్రీమద్భాగవతంతోపాటు ఆగమ శాస్త్రాల్లో కూడా హయగ్రీవుని ప్రస్తావన ఉంది. వేద విద్యాభ్యాసాన్ని కూడా హయగ్రీవ జయంతినాడే ప్రారంభిస్తారు. హయగ్రీవ జయంతి రోజున స్వామిని షోడశోపచారాలతో, అష్టోత్తరాలతో పూజించాలి.హయగ్రీవునికి యాలకులు ప్రీతికరమైనవి. యాలకుల మాలను ధరింపజేసి శనగలు, గుగ్గుళ్ళను తయారుచేసి నివేదించాలి. తెల్లపూవులతో పూజించాలి. శ్రావణ పౌర్ణమినాడు హయగ్రీవ పూజ చేయడం సర్వశ్రేష్ఠం.సరస్వతీదేవి, వేదవ్యాసుడు హయగ్రీవుని నుండి విద్యాశక్తిని సముపార్జించారని హయగ్రీవ స్తోత్రంలో దేశికాచార్యులు పేర్కొన్నారు.